

ఉద్యోగం చేరుకొబుతున్నప్పుడు కొన్నాళ్ళు సెలవు పెట్టటమే మంచి మందు!

నా అదృష్టంకొద్దీ సెలవు అడగగానే కాదనకుండా అనుమతించాడు మా ఆఫీసరు. ఒకరోజు కాదు, వారం రోజులు!

ప్రయాణం విన్నాళ్లబట్టో తమ్మంటున్న గుంటూరులో ఉంటున్న మిత్రుడి దగ్గిరకి!

రాత్రి పదిగంటలకు హైదరాబాదులో గుంటూరు వెళ్ళేబస్సు బయలుదేరుతుంది. బస్సులో నా సీటు కిటికీ పక్కగా వచ్చింది. సూట్‌కేసు కిందపెట్టి, బాగ్ పైన పెట్టాను.

బయట ఎంత చల్లగా ఉన్నా, కదలని బస్సులో కూర్చోగానే ఉక్కపోస్తోంది. చిరాకుపడసాగాను.

అందుకనే శాస్త్రపు కింద నిలబడదామని లేచి నాలుగు సీట్లు దాటానో లేదో, నా కాళ్ళు నాటంతట అవే ఆగిపోయాయి.

ఇందిర! ... ఒకనాటి నా ఇందూ ... బస్సులోకి ఎక్కుతూంది.

నా ఆశ్చర్యానికి. అవధులు లేకపోయాయి. ఎందుకో ముఖం నల్లబడిపోయింది!

ఇందూని చూసి ఎన్నాళ్ళయింది! అసలు తిరిగి మళ్లీ చూస్తాననుకున్నానా?

"ఇందూ!..." కంఠం వణికింది.

తల వంచుకుని, సీటు నెంబర్లు చూసుకుంటూ వస్తున్నదల్లా, నా పిలుపుతో ఉలిక్కిపడి తల ఎత్తింది. నన్ను చూస్తూనే ఆశ్చర్యంతో కొయ్యబారి పోయింది.

"బావా!"

"హైదరాబాదు ఎప్పుడు వచ్చావ్?" అప్పటికీ కంఠంలో సహజత ఏర్పడలేదు. ఆఘాతంనుండి తేరుకోలేకపోతున్నాను.

"పదిహేను రోజులయింది! అన్నయ్య ఇక్కడే ఉంటున్నాడు గదా" అంటూనే బస్సు కిటికీలో నుండి బయటికి చూస్తూ, "అరే, అన్నాయ్!" అని పిలిచింది. "శేషుబావ వచ్చాడురా!" అన్నది.

ఇందూను చూస్తూంటే శరీరం ఆవేదనతో విలవిలలాడుతూంది. కాని నాలో ఏలాంటి కల్లోలమూ పొంగటం లేదన్నట్లుగా నవ్వటానికి ప్రయత్నిస్తూ, కిందికి నడిచాను ముకుందాన్ని కలుసుకునేందుకు.

వాడు నన్ను చూస్తూనే నా దగ్గిరకల్లా వచ్చి నా చెయ్యి పట్టుకున్నాడు. "అదిగాదు, బావా! ఈ ఊరు వచ్చి మా ఇంటికి రాకుండానే వెళుతున్నావన్న మాట!" అన్నాడు నవ్వటానికి ప్రయత్నిస్తూ.

"నేను ఈ ఊరు రావటమేమిటి? రెండు సంవత్సరాలబట్టీ ఇక్కడే ఉంటున్నాను! అయితే ఇంతకీ నీవూ ఇక్కడే ఉంటున్నావన్నమాట!" తెచ్చి పెట్టుకున్న సంతోషంతో అన్నాను.

వాడి ఆశ్చర్యానికి అంతు లేకపోయింది.

అవును! కొన్ని సంవత్సరాలు కలిసిమెలిసి తిరిగిన మేము, అందునా ఎంతో ఇదిగా తిరిగిన మేము రెండు సంవత్సరాలయినా ఈ ఊరు వచ్చి ఇలా ఒకచోట ఉంటున్నామని తెలుసుకోలేకపోయామంటే ఎంత దౌర్భాగ్యం!

రాతకొద్దీ దొరికాడు కోతి మొగుడు! అంటారు. అలా అని సరిపెట్టుకోవడమో, లేక ఉన్న అవకాశాన్ని జారవిడిచి అలాంటి పరిణామానికి అవకాశం కల్పించినందుకు విచారించడమో తెలియదు. ఏమైనా మూడు ముళ్ళూ పడకుండా చేయడం సులభం కాని పడిన ముళ్ళనుండి విముక్తులు కావడం మాత్రం అసంభవమని చెప్పవచ్చు.

---

నా ముఖం నల్లబడి ఉంటుందనుకున్నాను. కాదు. ముకుందం చేతిలోని నా చెయ్యిగూడా వణుకుతూంది. కారణం బస్సు కిటికీలోనుంచి సూటిగా నావంక చూస్తూ నిలబడిఉన్న ఇందిర!

'ఇందిరా!' నా చేతగానితనానికి కసిగా అనుకున్నాను.

"నాన్న బెజవాడలోనే ఉన్నాడా? ఇందూ అక్కడికేనా?" అడిగాను.

"లేదు. నాన్న రిటైరయ్యారు గదా! ఇక్కడే ఉంటున్నారు. ఇందూ శ్రీవారి దగ్గిరకి వెళుతూంది, గుంటూరు!"

క్షణం కలతజెందింది మనస్సు.

ఇందూ భర్త దగ్గిరకి వెళుతూంది! అత్తగారింటికి వెళుతూంది!

అనుకున్నవన్నీ అనుకున్నట్లుగా జరిగి ఉన్నట్లయితే ఈనాడు ఇందూ గుంటూరుకు కాదు, మరోచోటికి వచ్చిఉండేది!

డ్రైవర్ కింద ప్రయాణికులెవరైనా ఉంటే వచ్చి ఎక్కమంటున్నాడు.

ముకుందం చెయ్యి ఊపాను. "నేను వారం రోజులు సెలవు పెట్టి గుంటూరు వెళుతున్నాను. మా మిత్రుడొకడు రమ్మనమని నా ప్రాణం తీస్తున్నాడు. ఈ ఊరు రాగానే నిన్ను కలుస్తాను. మరిచిపోయాను అడగడం — నీవెక్కడ పని చేస్తూంది?" చెప్పాడు ముకుందం.

"అయితే రాగానే ఫోన్ చేస్తాను. తరవాత కలుద్దాం!"

"అచ్ఛా" అన్నాడు.

నేను వెనక్కి తిరిగాను. బస్సు ఎక్కాను. వణికే కాళ్లతో ఒక్కొక్క అడుగే ముందుకు వేశాను.

బస్సులో అంతగా జనం లేరు. అందుకనే నా పక్కగా కూర్చున్న ప్రయాణికుణ్ణి మరో సీటుకు బతిమిలాడి పంపి, ఇందిరను నా పక్కన కూర్చోమన్నాను.

మెదలకుండా వచ్చి, తల వంచుకుని కూర్చుంది.

బస్సు బయల్దేరేటప్పటికిగాని ప్రయాణికులకు ఉక్కపోయటం తగ్గలేదు. కాని అదేం ఖర్మమో బస్సు బయలుదేరినా నాకు తగ్గలేదు!

కారణం ఇందిరా? — అయిదు సంవత్సరాల తరవాత చూసిన ఇందూనా?

ఏమో!

"ఇందూ!" వేదన స్ఫురించింది నా కంఠంలో. ఇందిర తలఎత్తి నా ముఖంలోకి చూసింది.

---

**పి. ఎస్. నారాయణ**

---

కళ్లలో సిగ్గులు గూడుకట్టుకొని ఉన్నది.

విషాదంగా నవ్వింది.

దానికి కారణం — అయిదు సంవత్సరాల క్రితం నేను! నా చేతగానితనం! నా తెలివితక్కువతనం!

"ఇందూ!" చిన్నగా గొణిగాను. "జీవితంలో ఇక నిన్ను చూడలేనేమో అనుకున్నాను, ఇందూ!" అన్నాను. ఇందూ చేతిని నా చేతిలోకి తీసుకొని నలిపివెయ్యాలనిపించింది.

నేను సర్వం మరిచిపోయాను.

"ఇందూ!" పెదిమలు కదిలాయి.

ఒక్కసారి ... ఒక్కసారి ... ఇందూను నా గుండెల మీద చేర్చుకొని, "నిజం, ఇందూ! నేను అసమర్థుణ్ణి!" అని ఏడవాలనిపించింది.

ఇందూ కళ్లలోకి కన్నార్పకుండా చూస్తున్న నేను ఉలిక్కిపడి, దృష్టి మరల్చుకునేలా ఎవరో దగ్గారు! మరుక్షణంలోనే సావిత్రి గుర్తుకు వచ్చింది. అంతేగాదు. నావంక తీక్ష్ణంగా చూస్తున్నట్లు అనిపించింది!

నిజం, సావిత్రే కనక ఈ క్షణంలో, ఇక్కడ ఉన్నట్లయితే అలాగే చూసి ఉండేది!

సావిత్రి గుణమే అంత!

అనుమానం పెనుభూతంలా పట్టి పీడించే ఆమెకు రెండేళ్ల రాజుకు తండ్రినైన నామీద ఏమాత్రం నమ్మకం లేకపోవటమే ఆ గుణం!

జీవితంలో ఎన్నో పొందాలని కోరుకున్న నేను ఈనాడు ఏమీ పొందలేకపోయాను. లేకపోతే తేనెలొలికే మధురస్రవంతులను పంచి ఇవ్వగల ఇందిరకు దూరమయి, ప్రతిక్షణం తన అనుమానపు చూపులతో హింసించే సావిత్రికి ఎందుకు దగ్గిర అవుతాను?

బస్సుకు ఏదో అడ్డు వచ్చిందల్లే ఉన్నది. టటాలున బ్రేక్ వేశాడు డ్రైవర్.

"బావా!" అంది ఇందిర.

"చెప్పు!"

ఇందిర ఏదో చెప్పబోయింది. తడబడింది. కళ్ళు బరువెక్కటంతో, చటుక్కున తల వంచుకొని, అటూ ఇటూ ఊగుతూ, "ఏమీలేదు ... ఏమీలేదు!" అంది.

నాకు తెలుసు, ఇందిర ఏమి అడగబోయేది!

'ఎందుకు బావా, అర్ధరాత్రి చీకటిని దాటు చేసుకొని, జీవితంలోనే నన్ను చీకటిలోకి తోసివేసి పారిపోయావ్? చెప్పు బావా, చెప్పు!' అని నిలదీసి అడగాలని ప్రయత్నిస్తూంది.

నేనేం చెప్పగలను ఆ ప్రశ్నకు సమాధానం?

క్షణాలు దొర్లిపోతున్నాయి.

అప్పటికే కొంతమంది ప్రయాణికులు నిద్రతో తూలుతున్నారు.

ఇందిరతో ఎన్నో మాట్లాడాలనిపిస్తూంది.

ఒకనాడు —

ఇందూ ఏమీ తెలియనిదానిలా నాచేత పాఠాలు చెప్పించుకొంటూ, ఎంత చెప్పినా అర్థం కానట్లుగా నటిస్తూ, తన చిలిపిమాటలతో నా చెప్పలేనితనాన్ని వెక్కిరిస్తూ, నవ్విస్తూ గడిపిన క్షణాలు నాకొక్కొక్కటే గుర్తుకు రాసాగాయి.


ఆనాటి రాత్రి—వెన్నెల తెల్లని జల్లుల వరువులా డాబామీద తిన్నంగా పరుపుకున్నప్పుడు — "జీవిత

లాభదాయకం అధునాతనం అయిన చిన్న తరహా కుటీర పరిశ్రమ
కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి

కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగాకాని, సహాయకపరిశ్రమగా కాని, లఘుపరిశ్రమ ప్రారంభించ దలచుకున్నవారు "అధునాతన కుటీర పరిశ్రమలు" అన్న తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవాలి. లాభదాయకమైన చిన్నతరహా పరిశ్రమలు, ముడిసరుకులు దొరుకు చోట్లు, యంత్రాలను వాయిదాలపద్ధతిని తెప్పించుకోవడం, లఘుపరిశ్రమలకు ప్రభుత్వ సహాయం వగైరా ఎన్నోవిషయాలు దీనిలో ఉన్నాయి. 960 పుటలు. 350 బొమ్మలు. గుడ్డ బైండ్ ప్రతి ధర రూ. 15.50. తపాలఖర్చు రూ. 1—85. ఇతర ప్రతులు: ఇంగ్లీష్, మరాటీ రూ. 15.50. హిందీ రూ. 14.50. గుజరాతీ, మలయాళం, తమిళం, కన్నడం రు. 13.00.

COTTAGE INDUSTRY (AWN-77) P.B. 1262, Behind Recruiting Office, Near Red Fort. Jamuna Rd., Delhi-6. T'phone: 262835

కర్షకులపాలిటి
కల్పవృక్షం



అలసిపోయిన పొలాలకు "క్రిషి పవర్ టిల్లర్"
నవ్యశక్తినిచ్చి ఉత్పత్తిని పెంచుతుంది.
దున్నటం నుండి దుప్పనూర్పులవరకూ రైతుకు
ఉడిఘుటంగా. పదిమంది పెట్టుగా తోడ్పడుతుంది.)

క్రిషి పవర్ టిల్లర్

క్రిషిఇంజన్స్ప్రైవేట్ లిమిటెడ్ సనత్‌నగర్, హైదరాబాద్-18.

సక్రమంగా బ్రష్‌తో తోముకుంటే,
ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు
పనుచిగుళ్ల బాధలను
దంత క్షయమును నిలుపును

చిన్నా, పెద్దా అనే భేదం లేకుండా అనేకులు అయాచితంగా పంపిన ప్రశంసా పత్రాలు ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు శ్రేష్ఠతను చాటుతున్నాయి.
ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు చిగుళ్ళ మరియు పళ్ళ జాగ్రత్తకై ప్రత్యేకముగా సూత్రీకరించ బడినది. ప్రతి రాత్రి, ఉదయమూ ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు వేసి మీ పళ్ళను బ్రష్‌తో తోముకుంటే నిశ్చయంగా మీ చిగుళ్ళు ఆరోగ్యవంతమైనవిగాను, మీ పళ్ళు దృఢముగా, నిగనిగ లాడేవిగాను వుంటాయి.

ఫోర్‌హాన్స్—ఒక దంతవైద్యునిచే సృష్టించ బడిన టూత్ పేస్టు

ఉచితం! "పళ్ళు చిగుళ్ళను గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే రంగుల చిన్న పుస్తకం ఇంగ్లీషు, తెలుగు భాషల్లో లభిస్తున్న యీచిన్న పుస్తకము కావలసిన యెడల యీ కూపన్ 10 పైసల తపాలా బిళ్ళలతో పాటు (తపాలా ఖర్చుల నిమిత్తం) మేనర్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నంబరు 10031, బొంబాయి-1 కి పంపండి.

పేరు..........................................................
చిరునామా..........................................................
ఊరు..........................................................

T-14

GMGM-77 TL

ఎల్లప్పుడూ సుఖంగా ఉండాలంటే ఏం చేయాలి, ఇందూ!" పాఠం మధ్యలో నా అనవసరపు ప్రశ్న!

"మనిద్దరం పెళ్లి చేసుకోవాలి!" పక్కున నవ్వింది ఇందిర.

ఇందిరను ఉడికించాలనే ఉద్దేశ్యంతో, "అయితే ఇప్పుడు నా దగ్గర పాఠాలు నేర్చుకునేందుకు వచ్చావా? లేక పెండ్లిమంతనాలు ఆడేందుకు వచ్చావా?" అన్నాను తెచ్చిపెట్టుకున్న కోపంతో.

"బావగారూ, కోపగించబోకండి! మనలో మన మాట. నాకు తెలియక అడుగుతానుగాని, నిజంగా మీరు నాకు పాఠాలు చెప్పాలనే ఇప్పుడు ఇక్కడ కూర్చున్నారా?" అప్పుడు ఇందిర నవ్విన నవ్వుకు తెల్లటి వెన్నెలే తెల్లబోయింది.

నిజం, ఆనాటి రాత్రి...కాదు, అలాంటి క్షణాలు... ఎన్ని? ... ఎన్నో!

అవన్నీ ఒకనాటి స్మృతులుగానే మిగిలిపోయాయి. తిరిగి అలాంటి క్షణాలు జీవితంలో నాకు లభించవు! అంతేగాదు. నాకూ, వాటికీ మధ్య సావిత్రి అడ్డమై నిలబడి జీవితంలో చీకటినే నాకు జోడు చేస్తూంది!

అంటే సావిత్రితో నా జీవితం నరకప్రాయమౌతూందని కాదు. కాని ఏదో బాధ, ఏదో వేదన ... ఊహూఁ ... అది ఇది అని చెప్పలేను.

బస్సు నార్కెట్‌పల్లి వచ్చింది. నిద్రపోతున్న ప్రయాణీకుల్ని ఒక్క కుదుపు కుదిపి ఆగింది.

టీ కుర్రవాణ్ణి పిలిచి టీ తెమ్మన్నాను.

"వద్దు, బావా. నా కలవాటు లేదు!"

"నీ కలవాటు లేదంటే నేను నమ్ముతాననుకుంటు న్నావా, ఇందిరా?" అంటూ టీ తీసుకొని బలవంతాన ఇందిర చేతుల్లో పెట్టాను.

వద్దంటూనే తప్పక తీసుకుంది ఇందిర.

తిరిగి ఆ క్షణంలో సావిత్రి ముఖం కళ్లముందు మెదిలింది. ఆమె అసహ్యకరమైన అనుమానపు చూపులు కళ్లముందు తారట్లాడాయి.

ఈ ప్రపంచంలో ఏ స్త్రీ అయినా తన భర్త మీద అలాంటి అనసమ్మకంతోనూ, ద్వేషంతోనూ కాలం గడుపుతుందని నే ననుకోను!

బస్సు బయలుదేరేటంతవరకు సావిత్రి చుట్టూ గిరగెడుతూ తిరుగుతున్న ఆలోచనలతో పరిసరాలనే మరిచిపోయి తల వంచుకుని కూర్చున్నాను.

సావిత్రి?

మామయ్యగారి ఇంటినుండి ఆయనచే అర్ధరాత్రి వేళ వెళ్లగొట్టించుకోబడ్డ నాకు, ఒక గమ్యం లేకుండా తిరిగి తిరిగి విశాఖపట్టణం చేరి అక్కడే ఒక గుమాస్తా ఉద్యోగం చూసుకొని, సావిత్రి గృహంలో ఒక గదిలో చేరిన నాకు సావిత్రి మొట్టమొదటిసారిగా పరిచయమయింది.

బయట కారుషెడ్డే గదిగా మార్చబడిన ఆ గదిలో నేను కూర్చొని, వాళ్ల ఇంటివైపు తోటలోకి నా గది కిటికీ తలుపులు తెరుచుకొని విచ్చివిచ్చని పువ్వులు కన్నార్పకుండా చూస్తూ, కాలంకూడా తెలుసుకోకుండా ఇందూను, మామయ్యను కళ్లముందు ఉంచుకొని కూర్చున్నాను.

*నా ఆలోచనలనుండి కదిలిస్తూ, ఉలిక్కిపడేలా* సావిత్రి కంఠం వినబడింది.

"మీ రెండు కలా గంటల తరబడి తలుపులు తెరుచు

కొని మావంక చూస్తూంటారో నా కర్థం కావటం లేదు. ఈలాగే ప్రవర్తిస్తూంటే మా గది ఖాళీచేయ వలసివస్తుందని గుర్తుంచుకోండి! ఇది సభ్యత కాదు!"

నేను కలవరపడ్డాను. లేచి నిలుచుంటూ, "మీరు... మీరు పొరబడుతున్నారు. నేను చూస్తున్నది ..."

"మీ సంజాయిషీ నా కనవసరం!" గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది సావిత్రి.

అప్పుడే ఆ కిటికీ తలుపులు బంధించాను.

తరవాత మరుసంవత్సరంలోనే అనుకోకుండా సావిత్రి నా భార్య అయి, నా హృదయకవాటాలను కూడా బంధించివేసింది!

తొలినాడు—నాతో మాట్లాడిననాడు —ఏ అనుమానాన్ని మనస్సులో పెట్టుకొని ఆగ్రహించిందో అలాంటి అనుమానాలకే ఆమె మనస్సును ఆలవాలం చేసుకొని నేటికీ నన్ను ఆ విషయంలో ద్వేషిస్తూనే ఉన్నది!

ఆలోచనలతో సతమతమౌతూనే నిద్రలో జోగుతున్నాను.

ఇందిర ఊగుతూ తూలుతున్నది.

ఎందుకో కన్నార్పకుండా ఇందిర ముఖంలోకి చూస్తూ ఉండిపోయాను. కాని ఎంతగా ఆలోచించినా ఆమె కళ్ళకింద గూడుకట్టుకున్న నల్లటి చారల అర్థం నాకు అవగాహన కాలేదు.

ఇందిరకూడా జీవితంలో సుఖాల్ని చవిచూడటం లేదేమో ననిపిస్తూంది! ఆమెలోనూ ఏదో బాధ ఉన్నది. ఆమె సంసార జీవితం ఏలా గడిచిపోతున్నదో!

నన్ను నేను మరిచిపోతూ, కళ్ళముందు కళ్ళకింద నల్లటి చారలతో ఉన్న ఇందూను నిలబెట్టుకొని కళ్ళు మూసుకున్నాను.

తరవాత ఎంతసేపటికో నాకయితే తెలియదుగాని, భుజంమీద ఏదో బరువుగా ఉన్నట్లుంటే కళ్ళు ఎత్తాను.

అది—చెదిరిన జుట్టుతో, మూసుకున్న కనులతో, భారంగా వాడిన ముఖంతో ఉన్న ఇందిర తల!

నేను కలవరపడ్డ మాట వాస్తవమే.

ఇప్పుడు సావిత్రే కనక ఇక్కడ ఉన్నట్లయితే ఆమె కోపతాపాలను గురిపెట్టి చూడటానికి ఇంత కంటే కావలిసిన సాక్ష్య మేమి ఉన్నది?

నేను లేపుదామా వద్దా అని సంశయిస్తూండగానే, ఇందిర ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది. నా భుజంమీద ఉన్న తల తీసుకుంటూనే, "క్షమించు, బావా, క్షమించు!" గొణిగింది.

ఏలాంటి స్థితి?

ఇందిర ఇలాంటి స్థితికి క్షమాపణలు కోరుకోవలిసిన క్షణాలు వస్తాయని నేను కలలోనైనా ఊహించానా?

తరవాత ఎంతసేపటికి బస్సు ఎక్కడ ఆగిందో నాకు తెలియదుగాని, ఆగిన వెంటనే ఏదో స్వేచ్ఛ కావాలన్నట్లుగా బయటికి పరిగెత్తాను.

బయట ఉన్న కిళ్ళీకొట్టు చూస్తూనే అక్కడకు నడిచి, ఎంతో అలవాటు ఉన్నవాడిలా ( అప్పుడప్పుడూ తాగకపోలేదు) సిగరెట్టు కొనుక్కొని, గట్టిగా ఒక్క దమ్ము లాగి, పొగ వదిలితే ఆ పొగ నా చుట్టూనే చేరి నన్నే ఆవరించుకుపోయింది, ఉక్కిరి బిక్కిరి చేస్తూ!

కన్నార్పకుండా, గుంజనానుకొని పొగ వదులుతూనే ఎటో అగమ్యంగా చూస్తూ నిలబడ్డాను, ఎంతోసేపు!

చటుక్కున ఒంటరిగా అవతలవైపునుంచి తల వంచుకొని నడిచివస్తున్న ఇందిర కనబడింది. నాలో తెలియని ఆవేశం వచ్చింది. ఒంటరిగా కనబడ్డ ఇందూను నా రెండుచేతుల్లోనూ బంధించి ఎన్నో ప్రశ్నలడగా లనిపించింది.

పడీపడీగా వదులువదులుగా ఉన్న మఫ్లర్‌ను గట్టిగా మెడకు బిగించుకొని, పెదిమల మధ్యగా ఉన్న సిగరెట్టును మరింతగా నొక్కి పట్టుకొని ముందుకు బలంగా అడుగులు వేశాను.

"ఇందూ!" చటుక్కున రెక్క గట్టిగా పట్టుకున్నాను. "చెప్పు, ఇందూ. నిజం చెప్పు! నేను ఆరాత్రి మీ గృహంనుండి బయటికి శాశ్వతంగా వెళ్ళిపోయిననాడు నీవు సంతోషించలేదా, ఇందూ?" అరిచినట్లుగా అడిగాను.

ఇందిర ఉలిక్కిపడింది. క్షణేత్తి సూటిగా నా కళ్ళలోకి చూసింది. నిర్లిప్తంగా ఒక నవ్వు నవ్వి, "నీవు అలా ఏలా ఊహించుకోగలిగావు, బావా?" అన్నది. అంటూనే చేయి విడిపించుకోటానికి ప్రయత్నించింది గాని, నా చేయి మరింతగా బిగుసుకుపోయింది.

తెలియని ఆవేశం. నేనేం మాట్లాడుతున్నానో నాకే

> హేతువాదానికి లొంగని కారణాలు హృదయానికి ఉంటాయి.
>
> — పాస్కల్
>
> • • •
>
> మాటకు శాశ్వతత్వం చేకూర్చేది సాహిత్యం.
>
> — ష్లెగెల్

తెలియనివ్వకుండా నన్ను చుట్టివేసింది. "హూ.... అబద్ధమాడబోకు, ఇందిరా! మీ నాన్న చెప్పిన మాటల్లో నిజం లేదంటావా? బి. ఎ. చదివిన నాకంటే బి. ఇ. చదివిన అతగాడినే నీవభిలషిస్తున్నటుగా మీ నాన్న నాముందుంచిన నిజం నిజం కాదంటావా?"

"నాకేం అర్థం కావటంలేదు, బావా, నీమాటలు!" దీనంగా ఉన్నది ఆ కంఠం.

"నిజంగానా?" ముందుకు వంగి ఆ చీకట్లో ఇందిర ముఖంలోకి ముఖం పెట్టి అన్నాను.

"అవును!"

ఒక్క క్షణం ఆనాటి రాత్రి సంఘటన కళ్ళముందు తళుక్కుమన్నది.

లైటు ఆర్పి పడుకోబోతుండగా, మామయ్య నా గదిలో హడావిడిగా కాలుపెట్టి, "చూడు, శేషగిరీ! ఏదో నాకు చేతనయినంతవరకూ నిన్నో మనిషిగా చేశాను. ఇక అంటావా నీ కాళ్ళమీద నీవు నిలబడి ఉండటం అన్నివిధాలా ఉత్తమం. అటు ఇందిరా ఒక ఇంటిదై వెళ్ళిపోతుంది. ఇక్కడ నీవు ఉన్నంతకాలం అది మరొకణ్ణి పెళ్ళాడనంటూ తిరస్కరిస్తూనే ఉంటుంది. చూస్తూ చూస్తూ నీలాంటి దైద్రాగిగాడికి దాన్ని ఇవ్వలేను... ఇవ్వను! అందుకనే గుట్టు చప్పుడుగాకుండా వెళ్ళిపోయావో నాకు సగం సమస్యలు తీరిపోతాయి! అంతేగాదు..." ఇంకేదో అనబోతున్నాడు.

నెత్తిన పిడుగు పడినట్లనిపించింది.

"మామయ్యా!"

"నీవు చెప్పబోయే విషయం నాకు తెలుసు. మేమిద్దరం ప్రేమించుకున్నాం అంటావు. ఈ టోడి ప్రేమలు పెళ్ళి అయిన తరవాత కూటికి పైసా లేనప్పుడు ఎన్నాళ్ళుంటాయి? అందుకనే అన్నిటికంటే ఉత్తమం నీవు నా గడప అవతల కాలుపెటటమే!" విసురుగా అని వెళ్ళబోతూ, ఒక్క క్షణం ఆగి, "ఇదుగో, ఒకటి చెబుతా, విను. జీవితంలో గుర్తుంచుకోదగ్గ విషయం. ఆడదాని మోజు ఎప్పుడూ డబ్బుమీదే ఉంటుంది. కాదంటే నీలాంటి వెధవలు చెప్పే మాయ మాటలలో పడి క్షణికోద్రేకాలలో తప్పటడుగులు వేసేటప్పుడు తప్ప, మరుక్షణంలోనే తెలుసుకొని అఘోరిస్తారుగూడా. అంతేగాదు. వీటన్నిటికీ ఇందిర అతీతురాలనుకుంటున్నావేమో! ఆ రాబోయే బి. ఇ. చదివిన మొగుణ్ణి చూసి సర్వం మరిచిపోతుంది!"

అంతే! ఆ క్షణంలోనే ఆ గదిలోనుండి కట్టు బట్టలతో బయటికి వచ్చి చీకటిలో కలిసిపోయాను!

తీక్ష్ణంగా ఇందిరవంక చూస్తూ, "అయితే మీ నాన్న నాగురించి నీకేం చెప్పాడు?" విసురుగా అడిగాను.

క్షణం తటపటాయించి, "నన్ను వివాహం చేసుకోవటం ఇష్టంలేక, నా ముఖం చూడలేక పారిపోయావని, నాకు క్షమాపణలు చెప్పమన్నావని చెప్పాడు మా నాన్న!" ఇందిర కంఠం బొంగురుపోయింది.

"ఇందూ! మీ నాన్న రాక్షసుడు ఇందూ, రాక్షసుడు!"

ఆ క్షణంలో నాలో తెలియని రాక్షసత్వం గూడు కట్టుకొని పరిసరాలనే మరిచిపోయేలా చేసింది.

వెళ్ళి బస్సులో కూర్చున్నాము.

డ్రైవర్ మారాడు.

ఒక పక్కగా ఉన్న చిన్న లైటుమాత్రం వేసి, మిగతావి ఆర్పేశాడు కొంతదూరం పోయేటప్పటికి.

ఆలోచనల నడుమ, మీది మీదికి వచ్చే నిద్ర మత్తు నడుమ నందిగామ ఎప్పుడు వెళ్ళిపోయిందో నాకు తెలియదు. విజయవాడ వచ్చిన సంగతిమాత్రం — బస్సు ఆగి ఎంతసేపటికీ కదలకపోతే తెలిసింది!

ఆ ఆలస్యానికి తోడు పెట్రోలు పోయించుకోవటానికిగాను మరో పది నిమిషాలు పట్టింది.

అప్పటికి తూర్పున ఏదో పగిలి వెలుగు విరజిమ్ముతున్నట్లనిపించింది.

ఇందిర ఇంకా నిద్రలో తూలుతూనే ఉన్నది.

ఒక్క క్షణం ఇందూ ముఖంమీదనుండి చూపు మరల్చుకోలేకపోయాను. ఎప్పటిబట్టో అడుగుదామనుకుంటున్న ప్రశ్న నాలుకదాకా వచ్చింది — ఇందూ కళ్ళకింద గూడుకట్టుకున్న నల్లటి చారలకు అర్థమేమిటి?

"ఇందూ!"

తల ఎత్తి నావంక చూసింది.

"మీ సంసారం ఎలా నడుస్తూంది?"

నవ్వింది ఇందిర. నాకు ఆ నవ్వు పేలవంగా ఉన్నట్లు అనిపించింది. కాని, ఇందిర గంభీరంగా ఎన్నో దాచు

కున్నానన్నట్లుగా భావిస్తున్నదేమో నాకుమాత్రం అర్థం కాలేదు!

తల ఊగిస్తూ, "బాగానే ఉన్నది!" అన్నది.

ఆమె మాటల్లో నాకు కావలసిన నమ్మకం ఎక్కడా కనబడటంలేదు. అయినా నమ్మటానికి ప్రయత్నించాను! ఎందుకంటే, ఒకవేళ సుఖపడటం లేదన్నా నేను చేయగలిగిందేమి ఉంది? కాదంటే బాధ పెంచటం తప్ప!

తరవాత అరగంటకు గుంటూరులో కాలు పెట్టామన్నట్లుగా పొగాకు కంపెనీలు స్వాగతమిస్తూ బారులుతీరి కనబడ్డాయి.

ఇక బస్సు స్టాండు దగ్గిరికి వెళ్లాలంటే అయిదారు నిమిషాలకన్నా ఎక్కువ పట్టదు. రైలుగేటుకూడా కనిపిస్తూంది.

"మళ్లీ జీవితంలో కలుస్తామో లేదో, బావా!" ఇందిర కళ్లవెంట నీళ్లు గిర్రున తిరిగాయి.

నేను ఉలిక్కిపడ్డాను. ఉక్కిరిబిక్కిరి అయ్యాను.

"అదేమిటి, ఇందిరా! నేను వారం రోజులు ఇక్కడే ఉంటాను గదా!" అన్నాను ఆశ్చర్యంగా. "అయినా..." ఏదో చెప్పబోయాను ఇందిర భయానికి అర్థం లేదన్నట్లుగా.

నా మాటలు కొనసాగనీయకుండానే, "అదికాదు, బావా!" కళ్లు రెపరెప లాడించింది. సంశయిస్తున్నట్లుగా, చెప్పలేకపోతున్నట్లుగా క్షణం అర్థం పర్థం లేకుండా నసిగింది.

"చెప్పు, ఇందూ!"

"ఏమీలేదు...ఏమీలేదు, బావా! బస్సు ఆగిన తరవాత నన్ను పలకరించవద్దు, బావా! అసలు నాతో పరిచయం ఉన్నట్లుగాకూడా ప్రవర్తించవద్దు. ఆయన చూశారంటే ... చూశారంటే ... అసలే అనుమానపు మనిషి!" అప్పటికే సిగ్గుతో కమిలిపోయిన ఆమె ముఖాన్ని రెండు చేతులతోనూ కప్పివేసుకున్నది.

క్షణం నా నెత్తిన ఎవరో బలంగా బాదినట్లే అనిపించింది.

ఇందిర భర్త — బి. ఇ. చదివిన ఆయన — అలాంటి మనిషా?! ఇందిర జీవితం అలాంటి వ్యక్తితో ముడిపడిందా?

నాకు సర్వం తల్లక్రిందులయిపోతూన్నట్లే అనిపిస్తూంది. కలవరపడిపోసాగాను. కాని చేయగలిగిందేమి ఉన్నది?

నన్ను, నా మనస్సును కట్టివేస్తూ బస్సు వచ్చి స్టాండులో ఆగింది.

బస్సు ఆగకముందే, "వస్తాను, బావా!" అంటూ నావైపు చూసి, ఒక పేలవపు నవ్వు నవ్వి లేచి నిలబడింది బయటికి నడవటానికి.

నేనూ ఆవేశంతో లేవబోయాను. కాని ఎవరో పట్టుకున్నట్లుగా, నా చొక్కా దేనికో పట్టుకున్నది!

తల వెనక్కి తిప్పాను విసుగ్గా.


'ఆగండి. ఏమిటా తొందర? అందర్నీ దిగనీయండి. తరవాత దిగుదురుగాని!' సావిత్రి తన అందమైన ముఖాన్ని వికారంగా — చూడలేనంత వికారంగా—మార్చి అసహ్యపు భావాలతో అంటున్నట్లే అనిపించింది! ★




పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాన్నూ, వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోనూ మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో ఉద్యోగం విషయంలో మంచి చెడలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వాని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1–25 పైలకుమాత్రము. వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జిలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేమైనా ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**PT. DEV DUTT SHASTRI, RAJ JYOTSHI (A.P.W.)**
**POST BOX NO. 86, JULLUNDUR CITY.**




సంక్రాంతి అభినందనములు

వివాహాది శుభ కార్యములకు, పండుగ పర్వదినములకు

★ కాంచీపురం ★ బెనారస్ ★ ధర్మవరం

పట్టుచీరలు, మరియు చోలీ పీసులు

మా వద్ద సరసమైన ధరలకు లభించును

దక్షిణ ఇండియాలో సరికొత్త డిజైనులలో పేరుపొందిన

నల్లి చిన్నస్వామి చెట్టి

పనగల్ పార్కు ఎదురుగ

టి. నగర్ (ఫోను: 41115) మద్రాసు-17